అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 08 జనవరి 2023 పేజీలు : 04

నిబంధనల వాత..పరిశ్రమల మూత

- నకిలీ ఎమ్‌డీఎల్‌తో ప్రభుత్వానికి పావలా.. మోసాలకు ముప్పావలా..!
- అక్రమాలను చుట్టుముట్టిన చట్టం
- కోర్టు ఆదేశాలు, నిబంధనలు తప్పవంటున్న కొందరు మేధావులు
- రాజకీయ రంగు పులిమి లబ్దిపొందే యత్నం

రైల్వే పట్టాలకు అటు ఇటు ఏర్పడిన పరిశ్రమలు

పరిశ్రమల నుంచి హైవేపైకి దూసుకొస్తున్న దూలి

తాడిపత్రి, ప్రభాతవార్త

గడ్డం కాలి కొందరు ఏడుస్తుంటే చుట్ట అంటించుకుంటామంటూ మరికొందరు ఎగతాలి చేస్తున్నట్లు తయారైంది తాడిపత్రి నియోజకవర్గంలోని రాయలచెరువుకు చెందిన కొందరు పరిశ్రమల యజమానుల పరిస్థితి. ఏళ్లతరబడి గాలికొదిలేసిన నిబంధనలు కొందరి ఫిర్యాదుతోనూ, అధికారుల అప్రమత్తతోనూ తప్పనిసరి పాటించాల్సి రావడంతో ఇక్కడి పరిశ్రమల యజమానులు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలను సడలించి తమకు న్యాయం చేయాలని సదరు పరిశ్రమల యజమానులు ఓ ప్రజాప్రతినిధిని కోరడం, ఆయన అనుకూలంగా మొగ్గు చూపడం జీర్ణించుకోలేని మరోపార్టీకి చెందిన కొందరు చోటా నాయకులు తమ పట్టు చేజారిపోతుందేమోనంటూ దీనికి రాజకీయ రంగు పులిమి తమ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేయడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. కోర్టు ఆదేశాలను, నిబంధనలను తప్పు పట్టేలా కొన్ని పత్రికల్లో కథనాలు రాయించి పరిశ్రమల యజమానులను మరింత కూరుకుపోయేలా చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారనే విమర్శలను ఆ పార్టీ నాయకులు మూట కట్టుకుంటున్నారు.

మూడేళ్లుగా ఎదురుచూసి..!

రైల్వే పట్టాలకు అతి దగ్గరగా ఉన్న పరిశ్రమల మూలంగా పెద్ద మొత్తంలో కాలుష్యం వస్తోందని, దీంతో పట్టాలపై పనిచేసే గ్యాంగ్‌మెన్‌లు, రైలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత పరిశ్రమల యజమానులను హెచ్చరించినా ప్రయోజనం లేకుండా పోయిందని గుంతకల్లు రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజినీరు జయప్రకాష్‌రెడ్డి అక్టోబరు 2020న కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేశారు. రాయలచెరువు- వేములపాడు, రాయలచెరువు- జక్కలచెరువు మధ్యన ఉన్న ఈ పరిశ్రమలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అయితే మూడేళ్లుగా సదరు పరిశ్రమలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా హెచ్చరికలతోనే అవకాశం కల్పించారు. అయినా మార్పు రాకపోవడంతో ప్రత్యక్ష చర్యలకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఉపక్రమించారు.

కాలుష్య పరిశ్రమలకు రాజకీయ రంగు..!

రైల్వేశాఖ ఫిర్యాదుతో చర్యలకు ఉపక్రమించి సీఎఫ్‌వో, సీఎఫ్‌ఈ నిబంధనలు పాటించడం లేదంటూ తాఖీదులు జారీ చేసినా వాటిని పరిశ్రమల యజమానులు బేఖాతారు చేశారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటికి విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. కానీ కొందరు పరిశ్రమల యజమానులు కోర్టును ఆశ్రయించారు. వాస్తవ పరిస్థితిని వివరించి కోర్టు ఆదేశాల మేరకే సదరు పరిశ్రమలను మూసి వేయించారు. మరికొందరు నిబంధనలను పాటిస్తామని,సహకారం అందించమని ఓ ప్రజా ప్రతినిధిని ఆశ్రయించారు. ఉన్నతాధికారులను సంప్రదించి వారికి తగిన న్యాయం చేద్దామని వారితో పాటు విజయవాడకు కూడా ఆయన వెళ్లారు. అదే సమయంలో ఉన్నతాధికారి అందుబాటులో లేకపోవడం,పరిశ్రమల యజమానులకు రాజకీయ రంగు పులుముతూ ఓ పత్రికలో కథనం రావడంతో సదరు 13 పరిశ్రమలు మూతపడ్డాయి.

దస్తాలివ్వడంలో లేని కదలిక

రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా రాయలచెరువులో కొందరు నకిలీ ట్రాన్సిట్ ఫారాలను సృష్టించి మొత్తం వ్యవస్థనే నాశనం చేశారు. వీరిలో కొందరు గనుల యజమానులు, పరిశ్రమల యజమానులు, కేవలం వ్యాపారం

మిగతా 4 లో...

సుదీర్ఘంగా సాగిన జడ్పి సర్వసభ్య సమావేశం

- సమస్యలపై సభ్యులు ఏకరువు
- జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం ..జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ
- అంగన్‌వాడీలను బలోపేతం చేసుకుందాం.. మంత్రి ఉషాశ్రీ చరణ్
- వైద్యులు అందుబాటులో లేకుంటే ఎలా.. ఎమ్మెల్యే అనంత
- సత్యసాయి జిల్లాకు బడ్జెట్‌ను ప్రత్యేకంగా కేటాయించండి : పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

జడ్పి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

అనంతపురం సిటీ, జనవరి 7 ప్రభాతవార్త

జిల్లా సమస్యల పరిష్కారం కోసం శనివారం ఏర్పాటు చేసిన జిల్లా సర్వ సభ్య సమావేశం సుదీర్ఘంగా నిర్వహించారు. జడ్పి

చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షత వహించగా, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, శాసనమండలి విప్ వెన్నపూస గోపాల్‌రెడ్డి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, అనంతపురం, పుట్టపర్తి శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, అనంతపురం, పట్టపర్తి కలెక్టర్లు నాగలక్ష్మి, బసంత్‌కుమార్, జడ్పిసీఈఓ భాస్కర్‌రెడ్డిలతోపాటు జిల్లాలోని జడ్పిటిసిలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు హాజరు కాగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో దాదాపు 5 గంటలకు పైగా సాగిన సమావేశంలో వైద్యం, వ్యవసాయం, స్త్రీ శిశుసంక్షేమం, ఉపాధిహామీ, హౌసింగ్ అంశాలపై సభ్యులతోపాటు ఎమ్మెల్యేలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. జిల్లా సమగ్రాభివృద్ధికి కలిసి పని చేద్దామని, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించి అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరిగేలా చూడాలని సూచించారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల్లో మెరుగైన సౌకర్యాలు పెంపొందించేందుకు గతంలో ఉన్న అద్దెలను పెంచామని, తద్వారా మౌలిక వసతులు ఉన్న భవనాల్లో అంగన్‌వాడీలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైద్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తుంటే కొందరు వైద్యులు దీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్నట్లు సభ్యులు తీసుకొస్తున్న సమస్యలు పరిష్కారానికై గైర్హాజరవుతున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

జిల్లా పరిషత్‌కు మంజూరు అవుతున్ననిధులలో నియోజకవర్గాల వారీగా కాకుండా సత్యసాయిజిల్లాకు వాటాలు విడుదల చేయాలని తద్వారా జిల్లాలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో సైతం నిబంధనలను సడలించి పేదలందరూ ఇళ్లు నిర్మించుకునేలా చూడాలని సూచించారు. మండల విప్ వెన్నపూస గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. మాతా శిశు మరణాలు తగ్గించే దిశగా వైద్యులు కృషి చేయాలని సూచించారు. ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. రెయిన్ గన్‌లపై ఎన్నేళ్లు గడిచినా టీడీపీ నేతల వద్దే ఉన్నాయని, వాటిపై ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి వాటిని స్వాధీనం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సభ్యులు సమస్యలను ప్రస్తావిస్తూ నల్లమాడ జడ్పిటిసి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంపై జిల్లాలో అత్యధిక మంది ఆధారపడి ఉన్నారని వ్యవసాయ రంగానికి ఉపాధిహామీని అనుసంధానం చేయడం వల్ల వ్యవసాయ రంగాన్ని బలోపేతంచేయవచ్చని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పుట్లూరు జడ్పిటిసి బోగాతి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. పుట్లూరు మండలంలో రైతులు ప్రభుత్వానికి శనగలు అమ్మారని, మూడేళ్లు గడుస్తున్నా నేటికీ వారికి డబ్బు అందడం లేదని ఎన్ని సమావేశాల్లో సభల దృష్టికి తీసుకొచ్చినా రైతులకు న్యాయం జరగడం లేదని ఇప్పటికైనా రైతులకు న్యాయం జరగాలని సూచించారు. జడ్పి వైస్ చైర్మన్ నాగలక్ష్మి మాట్లాడుతూ..రైతులు ఆత్మహత్య చేసుకున్న తర్వాత పరిహారం అందించే కంటే ఆత్మహత్యలే జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త చెరువు జడ్పిటిసి మాట్లాడుతూ.. కొత్తచెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సరిగా అందుబాటులో ఉండటం లేదని అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. గోరంట్ల జడ్పిటిసి జయరామ్‌నాయక్ మాట్లాడుతూ.. జడ్పిటిసిలను సంప్రదించి ఆయా మండలాలకు జడ్పి నిదులను విడుదల చేస్తే భాగుంటుందని లేదంటే తాము ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయే అవకాశం ఉంటుందన్నారు. పుట్టపర్తి ఎంపిపి మాట్లాడారు.. అదే విధంగా పలువురు

సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు

సభ్యులు మండలాల్లో వైద్యసేవలను పెంచాలని అంగన్‌వాడీలలో సౌకర్యాలను కల్పించాలని, ఆర్‌బికెలలో అన్ని రకాల మందులు, ఎరువులు అందుబాటులోఉంచాలని, జలకళ ద్వారా బోర్లకు మోటార్లు, పంపు సెట్లు అందించాలని కోరారు. సభ్యులు తీసుకొస్తున్న సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఈ సందర్భంగా ఆయా శాఖలను ఆదేశించారు.

నకిలీ కంది విత్తనాలతో నట్టేట మునిగిన రైతులు..!

-వై.రాంపురం గ్రామంలో 80 ఎకరాల్లో పూత, కాయలులేని పంట

-న్యాయం చేయండంటూ ఏడీఏ కార్యాలయంకు వచ్చిన రైతులు

రైతులు సాగు చేసిన కంది పంట పూత, కాయలు లేని దృశ్యం

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త

నకిలీ కంది విత్తనాలు మండల పరిధిలోని వై.రాంపురం గ్రామానికి చెందిన రైతులను నట్టేట ముంచాయి. 80 ఎకరాల్లో పంట ఏపుగా పెరిగి సమయం మించిపోతున్నా పూత, కాయలు ఏర్పడకపోవడంతో తాము నకిలీ విత్తనాల బారినపడినట్లు నిర్ధారించుకున్న బాధిత రైతులు తమకు న్యాయం చేయాలంటూ వ్యవసాయశాఖ అధికారులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే... వై.రాంపురం గ్రామానికి చెందిన 20 మంది రైతులు గత ఏడాది జూన్ నెలలో అనంతపురంలోని గంగా గౌరి సినిమాహాళ్ల రోడ్డులోని ప్రభాకర్ కాంప్లెక్స్‌లోగల ఒక దుకాణం నుండి ఎల్ఆర్‌జీ 52 రకం విత్తనాన్ని కేజీ 170 రూపాయల చొప్పున కొనకోలు చేసి పంట పెట్టారు. 6 నెలలకు పంట చేతికి రావాల్సి ఉండగా సమయం మించిపోతున్నా నేటికీ కూడా పంటకు పూత, కాయలు ఏర్పడకపోవడంలబోదిబోమంటున్నారు. ఈక్రమంలోనే తాము దుకాణందారు నమ్మించి అంటగట్టిన నకిలీ విత్తనాలతో నష్టపోయామని నిర్ధారించుకొని న్యాయం చేయండంటూ శనివారం పట్టణంలోని

తమకు న్యాయం చేయాలని ఏడీఏ పద్మజను కోరుతున్న బాధిత రైతులు

స్థానిక వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాలయంకు వచ్చారు. ఈ సందర్భంగా బాధిత రైతులు రామక్రిష్ణ (15 ఎకరాలు), ఈశ్వరమ్మ (5 ఎకరాలు), ఎల్లమ్మ (5 ఎకరాలు),

మిగతా 4 లో...

ఇసుక బండిని ఢీ కొట్టిన ఐచర్ వాహనం..

ఇద్దరు అక్కడికక్కడే మృతి - మరొకరికి తీవ్ర గాయాలు.. ఎద్దు కూడా మృతి

మృతి చెందిన ఇద్దరు వ్యక్తులు, ఎద్దు

అగళి, జనవరి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని కసాపురం సమీపంలో కసాపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఇసుకను నింపుకోవడానికి ఎడ్ల బండి ద్వారా పోతుండగా వెనుక నుంచి ఐచర్ వాహనం అతి వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో గోవిందప్ప(35), తిమ్మేగౌడ(34) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎడ్ల బండిని తోలుతున్న శివన్నకు తీవ్ర గాయలు కావడంతో అతన్ని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. శనివారం తెల్లవారు జామున 5 :30 ప్రాంతంలో సువర్ణ ముఖి నది నుంచి ఇసుకను తీసుకురావడానికి ఎడ్ల బండి ద్వారా వీరు బయల్దేరగా ఆ సమయంలో మంచు ఆవరించిన కారణంతోపాటు వాహన చోదకుల అజాగ్రత్త వల్ల మూడు నిండు ప్రాణాలు అంటే అందులో ఇద్దరు మనుషులు, ఒక మూగ జీవి అక్కడికక్కడే మృతి చెందడం మండల ప్రజలను కలచివేసింది. రోజు కూలి చేసుకుని జీవనం సాగించే వీరు యదా ప్రకారం ఉదయాన్నే ఇసుకను తోలడానికి తీసుకురావడానికి ప్రశాంతంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో ఎడ్ల బండి ద్వారా బయల్దేరగా వారిని మృత్యువు కబలించింది. విషం తెలుసుకున్న ఎస్ఐ లావణ్య, పోలీసు సిబ్బంది

మిగతా 2 లో...

నిత్యం వివాదాలే.. ప్రభాకర్ చౌదరి నైజం

చిరు వ్యాపారితో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే అనంత

- నిబంధనలకు అనుగుణంగానే మహనీయుల విగ్రహాలు పెడతాం
- మీరు వ్యాపారాలు చేస్తే.. మేము అభివృద్ధి చేపడుతున్నాం
- మార్చి లోపు ఫ్లైఓవర్‌ను అందుబాటులోకి తెస్తాం
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, జనవరి 7 ప్రభాతవార్త

నిత్యం వివాదాలు సృష్టించడం, ఎవరితో ఒకరితో ఘర్షణ పడటం, ఎవరూ దొరకక పోతే సొంత పార్టీ వారితోనే తగువులు పడటం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి నైజం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. నగరంలోని 47వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ దుర్గాదేవితో కలిసి శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి స్థానికులకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సాయాన్ని వివరించి ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను ఆడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. గతంలో ఐదేళ్లు టీడీపీ నేతలకు ప్రజలు అధికారం ఇస్తే ఏమి చేయకుండా గ్రూపులు, తగాదాలతో కాలం గడిపారని విమర్శించారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఏమీ చేయలేని ప్రభాకర్‌చౌదరి నేడు తాము అభివృద్ధి చేస్తుంటే తానే చేశానన్న రీతిలో బిల్డప్ ఇస్తున్నారని విమర్శించారు. వారు ఏమీ చేయలేదు కాబట్టే గత ఎన్నికల్లో వారిని ఓడించడమే కాకుండా అనంతరం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో సైతం ఒక్క స్థానాన్ని కూడా టీడీపీకి లేకుండా నగర ప్రజలు తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. టీడీపీ పాలనలో టిడ్కో ఇళ్ల పేరిట ప్రజలను వంచించి, ఎన్నికల ముంగిట ఆర్భాటంగా పనులు మొదలు పెట్టి పునాదులకే టిడ్కో ఇళ్లు పరిమితం అయితే నేడు మూడున్నరేళ్ల పాలనలోనే నగరంలోని అర్హులైన పేదలందరికీ ఇల్లుకట్టించాలన్న సంకల్పంతో 23వేల మందికి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇళ్లను కూడా కేటాయించామన్నారు. అనంతపురం నగరంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ మూలంగా ఆ రహదారిలో ఉన్న ఎందరో మహనీయుల విగ్రహాలను తొలగించి రోడ్డు పనులు పూర్తి

మిగతా 4 లో...

అక్రమ ఆయుధాలు, గంజాయి స్వాధీనం

- అక్రమ ఆయుధాల కేసులో ముగిసిన నింధితుల కస్టడీ - విచారణలోపలు కీలక విషయాలు వెలుగులోకి - విలేకర్ల సమావేశంలో అదనపు జిల్లా ఎస్పీ వెల్లడి

అనంతపురం క్రైం, జనవరి 7 ప్రభాతవార్త

అక్రమ ఆయుధాలు, గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు అనంతపురం జిల్లాఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ కార్యాలయంలో ఏఎస్పీ నాగేంద్రుడు, కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులతో కలిసి జిల్లా ఎస్పీ విలేకర్ల సమావేశం నిర్వహించి పూర్తి వివరాలను వెల్లడించారు. అక్రమ ఆయుధాల కేసులో పట్టుబడిన నింధితుల 7 రోజుల పోలీసు కస్టడీ ముగిసిందని, నింధితుల విచారణలోకీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ ముఠాకు చెందిన ఆరుగురి సభ్యులపై డి.హీరేహాల్ పోలీస్‌స్టేషణ్‌లో క్రైం నెంబర్ 120/22 యు/సెక్ 120(బి) ఆర్/డబ్ల్యూ 34ఐపిసి, సెక్షన్ 8(సి) 20(బి) (2)(బి)(సి) ఆప్ ఎన్‌డిపిఎస్ యాక్ట్ 1985 అండ్ సెక్షన్ 25 (18) (ఎ) ఆర్ఎంఎస్ యాక్ట్ 1959 ఎం డిఐ 25/12/2022 తేది నమోదు చేశామన్నారు. ఈ



స్వాధీనంచేసుకున్న ఆయుధాలను చూపుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

కేసులో నింధితులైన కర్ణాటక రాష్ట్రానికి చెందిన జంషీద్, ముబారక్, అమీర్ పాషా,గోవాకు చెందిన రియాజ్‌షేక్, మధ్యప్రదేశ్‌కు చెందిన రాజ్ పాల్ సింగ్, జునేజు అలియాజ్ చోట, చూన్నిలాల్ అలియాజ్ నన్ను సుతార్ ఆదివాసీలను మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి 31/12/2022 తేది నుంచి 07/01/23 వరకు పోలీసు కస్టడీలో ఇస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందులో భాగంగా 31/12/2022 తేది నుంచి 7/01/23 తేది వరకు నింధితులను పోలీసు కస్టడీ తీసుకుని విచారణను కొనసాగించారన్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా కర్ణాటక, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, గోవా రాష్ట్రాలలో పలు ప్రదేశాలలోసందర్శించి సాక్షాలు సేకరించామన్నారు. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని బర్వాణి జిల్లా, వర్గ తాహసీల్, ఉమర్ట్ గ్రామంలో అక్రమ ఆయుధాలు తయారు చేసి కేంద్రంపైన దాడి చసి నింధితుడు తుపాకులు

మిగతా 2 లో...

అశ్మిత్‌రెడ్డి పర్యటనను అడ్డుకున్న పోలీసులు

మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త

పట్టణంలోని 1వవార్డులో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి శనివారం పర్యటించడం జరిగింది. పోలీసులు అశ్మిత్‌రెడ్డి పర్యటనను అడ్డుకోవడంతో సంఘటనా స్థలానికి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి హుటావుటిన అక్కడికి చేరుకుని ఎందుకు పర్యటించకూడదని పోలీసులను ప్రశ్నించారు. అక్కడున్న పోలీసులు ఇక్కడ పర్యటించడానికి అనుమతిలేదని చెప్పడంతో అలజడి నెలకొంది. దీంతో పోలీసులు, టిడిపి కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. జె.సి ప్రభాకర్‌రెడ్డి పోలీసుస్టేషన్ ఎదుట ధర్నాకు ప్రయత్నించారు. ప్రస్తుతం 30 యాక్ట్ అమలులో వున్నందున సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ పర్యటనను ఆపాలని పోలీసులు జె.సి ప్రభాకర్‌రెడ్డిని కోరారు. అనంతరం జె.సి ప్రభాకర్‌రెడ్డి స్థానిక నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో టిడిపి వారు ఎవరూ పర్యటించకూడదని రాజ్యాంగంలో వ్రాసి వుందా అని ప్రశ్నించారు. ఇలా చేసుకుంటూ పోతే వైసిపి ఓడిపోయే ప్రమాదంలో పడుతుందని జె.సి పేర్కొన్నారు.

శరవేగంగా వేపులపర్తి నుండి రాయదుర్గం రహదారి మరమ్మత్తులు

వేదావతి నదిలో రహదారి దృశ్యం

బ్రహ్మన ముద్రం జనవరి 07 ప్రభాత వార్త, : మండలంలోని వేపులపర్తి నుండి రాయదుర్గంకు పోవుదారి వేదావతి నదిలో వరదలకు బీటీపినుండివచ్చిన వరదనీటికి కోట్టుకొనిపోయి గత 6 నెలలుగా రాకపోకలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్త్రీశిశుసంక్షేమశాక మంత్రి అదేశాలతో తాత్కాలిక మరమ్మత్తులలో భాగంగా శరవేగంగా పనులను పూర్తిచేసి మరో రెండురోజుల్లో రాకపోకలకు అంతరాయం లేకుండా చేసేలా చర్యలు చేపట్టారు పనులను ఏడిసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు,కన్వినర్ బసవరాజు,ఎంపిటీసి భూషప్ప,ఆర్ అండ్‌బి ఏయి సంధ్యతో కలిసి పనులను పరిశీలిచారు

వైయస్ఆర్ భీమా తక్షణసాయం పదివేలను అందజేసిన కన్వినర్ బసవరాజు

భీమా పొమ్మును అందజేస్తున్న కన్వినర్ బసవరాజు

బ్రహ్మనముద్రం జనవరి 07 ప్రభాత వార్త, : మండలంలోని చెలిమేపల్లి గ్రామానికి చెందిన వన్నూరుస్వామి(30) ప్రమాదవశాత్తు కోమాలోకివెళ్ళి అనారోగ్యంలో మూడు రోజులక్రితం మృతి చెందగా వైయస్ఆర్ భీమా తక్షణసాయంకింద రూ 10వేలను తన భార్యకు రామలక్ష్మీ వైసీపి మండలకన్వినర్ బసవరాజు అందజేశారు అనంతరం కన్వినర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదమధ్యతరగతి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా అర్హులైనప్రతి ఒక్కరికి సంక్షేమఫలాలు అందిస్తుందని అన్నారు

ప్రజల గొంతులు నొక్కే జిఒలను రద్దు చేయాలి - సిపిఎం, సిపిఐ

జిఒ ప్రతులను దగ్ధం చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

చిలమత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త : ప్రజల గొంతులు నొక్కే జిఒలను రద్దు చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్‌సర్కిల్‌లో జిఒ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్‌షోలు, ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిఒనెంబర్-1 జారీ చేసిందని వెంటనే ఈ జిఒను ఉపసంహరించుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రజలను కలుపుకుని పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు లక్ష్మినారాయణ, రామచంద్ర, మంజు, నారాయణప్ప, సిపిఐ నాయకులు గోవిందరెడ్డి, జయచంద్రారెడ్డి, నరసింహప్ప, తదితరులు పాల్గొన్నారు.

మండల యూత్ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు ముత్యాలు


మండల యూత్ వైస్ఆర్‌సిపి అధ్యక్షులు ముత్యాలు

శెట్టూరు, జనవరి 7 ప్రభాతవార్త : మండలంలోని లక్ష్మంపల్లి పంచాయితీ కంబాలపల్లి ఎర్రబోరెపల్లిలో జరగబోయేటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం గడపగడపకు ప్రజల ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నాట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ పాల్గొనబోతున్నారు. కావున మండలంలోని ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి, సచివాలయ సిబ్బంది, ముఖ్య నాయకులు పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా స్థానిక మండల యూత్ వైఎస్ఆర్ సిపి ప్రెసిడెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఒన్‌టౌన్ సిఐ విఆర్‌కు

హిందూపురం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త : హిందూపురం ఒకటవ పట్టణ సిఐ ఇస్మాయిల్‌ను ఉన్నతాధికారులు విఆర్‌కు పంపారు. ఒకటవ పట్టణ ఇన్‌చార్జ్ సిఐగా రెండవ పట్టణ సిఐ వెంకటేశ్వర్లును నియమిస్తూ ఈ మేరకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

కల్లు దుకాణాలు తనిఖీలు

తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

హిందూపురం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త : పట్టణంలో శనివారం ఎక్సైజ్ విజిలెన్స్ అధికారులు పలు కల్లు దుకాణాలల్లో తనిఖీలు నిర్వహించారు. కల్లు విక్రయిస్తున్న దుకాణాల్లో ఎలాంటి హానికరమైన రసాయనాలు కలపలేదని అధికారులు తనిఖీల్లో తేర్చారు. నిబంధనల మేరకు కల్లు శ్యాంపిల్స్‌ను అధికారులు సేకరించారు.

సన్మానసభ విజయవంతం చేయండి

పరిగి, జనవరి 7 ప్రభాతవార్త : సత్యసాయి జిల్లా భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా నియమితులైన జిఎం శేఖర్‌కు ఈ నెల 11న బిజెపి, విహెచ్‌పి ఆధ్వర్యంలో పెనుకొండలో సన్మానసభ నిర్వహిస్తున్నట్లు పరిగి మండల అధ్యక్షులు బద్రినాథ్ తెలిపారు. ఈ సన్మానసభకు బిజెపి అనుబంధ సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మండలంలో అభివృద్ధి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయండి

-సర్వసభ్య సమావేశంలో జెడ్పిటిసి డి. పద్మావతి

మాట్లాడుతున్న జెడ్పిటిసి డి. పద్మావతి

కనేకల్లు, జనవరి 7 ప్రభాతవార్త : అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశానం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ లు హాజరైయ్యారు. వీరితోపాటు జిల్లావ్యాప్తంగా ఉన్న జెడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనేకల్లు జెడ్పిటిసి విద్య వైద్య స్టాడింగ్ కమిటి సభ్యురాలు డి. పద్మావతి తిమ్మప్పలు పాల్గొని మాట్లాడారు. కనేకల్లు నుంచి మాళ్యాంకు వెళ్లే రోడ్డుకు కల్వర్టు లేక ప్రజలు, వాహనాదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అలాగే మండలంలో రోడ్లు పనుల నిర్మాణ అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మంత్రులు దృష్టికితీసుకెళ్లారు.ఇందుకు వారుసానుకూలంగా స్పందించి రోడ్లు, మండలంలోని అభివృద్ధిపనులకుకోసం ప్రభుత్వానికి నివేదికలుపంపించామని నిధులు ఖచ్చితంగా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

మా ఆలయాన్ని మాకు వదిలేయండి..కాదు మాకివ్వండి..!

- రథ సప్తమి వేడుకల నిర్వహణపై సమావేశంలో ఇరుపక్షాల వాదనలు - అందరూ కలిసి సమీష్టిగా నిర్వహిద్దామన్న దేవాదాయశాఖ అధికారులు
- కొందరు స్వాగతించగా వ్యతిరేకించిన మరికొందరు గ్రామస్థులు - వాగ్వివాదాలు, నిరసనలతో ఆర్ధాంతరంగా ముగిసిన సమావేశం

సమావేశంలో మాట్లాడున్న గ్రూప్ టెంపుల్స్ ఈఓ అంగదాల క్రిష్ణయ్య,దేవాదాయశాఖను అనుకూలవర్గంను సముదాయిస్తున్న పోలీసులు, వ్యతిరేకవర్గాన్ని సర్దిచెబుతున్న పోలీసులు

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలోనే రెండవదిగా చెప్పబడే ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామం లోగల చోళరాజుల కాలంనాటి శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ పూర్తిగా స్వాధీనం చేసుకోవడంపై నెలకొన్న వివాదం ఇప్పట్లో సమసిపోయే పరిస్థితులు కానరావడం లేదు. ఆలయంలో ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించే రథ సప్తమి వేడుకల నిర్వహణపై శనివారం ఆలయంలో దేవాదాయశాఖ అధికారులు గ్రామస్థులతో ప్రత్యేక సమావేశంలో ఏర్పాటు చేయగా నిరసనలు, వాగ్వివాదాలతో గంధరగోల పరిస్థితులు నెలకొనగా సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. వివరాల్లోకి వెళితే...గ్రూప్ టెంపుల్స్ ఈఓ అంగదాల క్రిష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి దేవాదాయశాఖ డివిజినల్ ఇన్‌స్పెక్టర్ కె.రామతులసి, సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి, మండల వైస్ ఎంపీపీ యం.నరసింహులు, వీఆర్ఓ క్రిష్ణకీర్తితోపాటు ఆలయ జీర్ణోద్ధరణ వ్యవస్థాపకులు కాశీభట్ల అనంతరామ శర్మ పాత కమిటీ బాధ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈఓ అంగదాల క్రిష్ణయ్య మాట్లాడుతూ ఆలయాన్ని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 10 నెలల క్రితం గత ఏడాదే దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 28న ప్రతి ఏడాది తరహాలోనే రథసప్తమి వేడుకలను అందరూ కలిసి నిర్వహించుకుందామని చెప్పుకురాగా ఇందుకు మోన్నటి వరకు ఆలయ బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్న వర్గం పూర్తిగా వ్యతిరేకించింది. ఆలయం గూర్చి ఎవ్వరూ పట్టించుకోని సమయంలో తాము ఎంతో కష్టపడి ఆలయాన్ని దాతల సాయంతో జీర్ణోద్ధరణ చేయించి విస్తృత ప్రచారం కల్పించడంతో వెలుగులోకి వచ్చిందని మా ఆలయాన్ని మాకే వదిలేస్తే అన్ని కార్యక్రమాలు, పండుగలు తామే నిర్వహించుకుంటామని స్పష్టంచేశారు. ఈ క్రమంలోనే ఇంకోవర్గం కలుగజేసుకొని ఏ కమిటీల పెత్తనం వద్దని ఆలయం దేవాదాయశాఖ పరిధిలోకి వెళ్ళింది కాబట్టి దేవాదాయశాఖ ద్వారానే ఆలయ నిర్వహణ, పండుగలు జరుగాలని అందుకూతాము సంపూర్ణసహకారంఅందిస్తామని వాదించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదాలు, నిరసనలు చోటుచేసుకున్నాయి. పోలీసులు కలుగజేసుకొని ఇరుపక్షాలు గొడవపడకుండా నిలువరించి అందరినీ ఆలయ ప్రాంగణం నుండి బయటకు పంపివేశారు. రథసప్తమివేడుకలుగ్రామస్థుల సహకారంతో దేవాదాయశాఖఆధ్వర్యంలోనే కొనసాగుతాయని ఆలయ అధికారులు ప్రకటించారు.

మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని దేవాదాయశాఖ పరిగణిలోకి తీసుకోవాలి : మెజార్టీ గ్రామ ప్రజల అభిప్రాయాన్ని దేవాదాయశాఖ అధికారులు పరిగణిలోకి తీసుకోవాలని ఆలయ జీర్ణోద్ధరణ వ్యవస్థాపకులు కాశీభట్ల అనంతరామ శర్మ అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆయనస్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఆలయాన్ని పురావస్తుశాఖ గుర్తించి బోర్డు వేసిందితప్ప ఎలాంటి ఆలనా పాలనా లేని సమయంలో గ్రామస్థులు, పలువురు దాతల సహకారంతో తాను ఆలయంలో లక్షలాది రూపాయలతో జీర్ణోద్ధరణ పనులను గత 2008-09 మధ్య కాలంలోనే పూర్తి చేయించడం జరిగిందన్నారు. నాటినుండి ఒక కమిటీనే ఆలయ నిర్వహణచేస్తూ అర్చకులకు జీతాలుఇస్తూ రథసప్త మి లాంటి ప్రధాన పండుగలను నిర్వహిస్తూ వస్తోందన్నారు.

ప్రస్తుతం ఆలయ జీర్ణోద్ధరణ జరిగి 12 సంవత్సరాలు పుష్కరకాలం గడిచిపో యినందున గత ఏడాదే ఆలయానికి పుష్కరాలు జరుపాల్సి ఉండగా వివాదం కారణంగా అది జరుగలేదన్నారు. ఇప్పుడైనా పుష్కరాలు జరిపి మహా సంప్రోక్షణ చేపట్టకపోతే అరిష్టమన్నారు. ఇప్పటికీ ఆలయ నిర్వహణ విషయంలో వివాదం నడవడం బాధ కలిగిస్తోందని ఆలయానికి ఎలాంటి ఆస్తులు లేనందున మెజార్టీ గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు దేవాదాయశాఖ నడుచుకుంటే బాగుంటుందన్నారు.

శ్రీ సూర్యనారాయణస్వామి హుండీ ఆదాయం రూ.44,189

-పోలీసుల సమక్షంలో కొనసాగిన హుండీ లెక్కింపు

హుండీ లెక్కింపు జరుగుతున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని బూదగవి గ్రామంలోగల ప్రసిద్ధ శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయ హుండీ ఆదాయం 44,189 రూపాయలు సమకూరిందని గ్రూప్ టెంపుల్స్ ఈఓ అంగదాల క్రిష్ణయ్య తెలిపారు. శనివారం గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి ఆధ్వర్యంలో ఆలయంలోని రెండు హుండీలను ఉరవకొండ యుపీఎస్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి, దేవాదాయశాఖ డివిజినల్ ఇన్‌స్పెక్టర్ కె.రామతులసి, మండల వైస్ ఎంపీపీ యం.నరసింహులు వీఆర్ఓ క్రిష్ణకీర్తిల సమక్షంలో లెక్కించారు. తొలుత హుండీలు తెరుచుకోకపోవడంతో అరగంటపాటు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఆతరువాత హుండీలు తెరుచుకోగా దాదాపు ఏడాది కాలానికి భక్తులు స్వామివారికి హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించగా 44,189 రూపాయల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రకాష్‌స్వామి, మల్లికార్జునస్వామి తదితరులు పాల్గొన్నారు.

కంది పంటను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

-ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని వెల్లడి

వై.రాంపురం గ్రామంలో పూత, కాయలులేని కంది పంటను పరిశీలిస్తున్న ఏఓ శశికళ

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని వై.రాంపురం గ్రామంలో రైతులు సాగు చేసిన కంది పంటను శనివారం సాయంత్రం మండల వ్యవసాయాధికారి శశికళ పరిశీలించారు. తాము సాగు చేసిన ఎల్ఆర్‌జీ 52 రకానికి చెందిన కంది పంట 6 నెలలు గడిచినా పూత, కాయలు ఏర్పడలేదని విత్తన వ్యాపారులు తమకు నకిలీ విత్తనాలు అంటగట్టి మోసం చేశారని న్యాయం చేయాలని ఏడీఏ పద్మజకు విన్నవించారు. ఈ క్రమంలో ఏడీఏ ఆదేశాలతో గ్రామానికి వెళ్లిన ఏఓ శశికళ పంటను పరిశీలించి రైతులతో వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పంట పరిశీలన నివేదికను ఉన్నతాధికారులకు అందించడం జరుగుతుందన్నారు.

నేడే సూపర్ 60 అర్హత పరీక్ష

-జిల్లా వ్యాప్తంగా 12 కేంద్రాల్లో కొనసాగనున్న పరీక్ష

-పరీక్షకు హాజరుకానునన 2,652 మంది విద్యార్థులు

విలేఖరులతో మాట్లాడుతున్న నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త

ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ముగిసిన తర్వాత ఏపీఆర్‌జేసీ, ఆర్డీటీ సెట్, పాలిసెట్, అగ్రిసెట్ తదితర అర్హత పరీక్షల్లో విజయం సాధించడానికి ఇచ్చే శిక్షణకు విద్యార్థులను ఎంపికచేయడానికిగాను అభయ, నిస్వార్థ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సూపర్ 60 అర్హత పరీక్ష ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 12 కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండవెంకట్ తెలిపారు. శనివారం ఆయన అభయఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వామిబాలచంద్రతో కలిసి మాట్లాడారు. అర్హత పరీక్షలో ప్రతిభ కనర్చిన 120మందిని ఎంపికచేసి వారికి అనంతపురంలోని అభయ ఫౌండేషన్ వారి సీసీఎల్ క్యాంపస్‌తోపాటు ఉరవకొండలోనూ నెలరోజులపాటు విలువలతో కూడిన ఉచిత గురుకుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పరీక్షకు 2,652మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా పరీక్ష అనంతపురం, ధర్మవరం,కదిరి,పుట్టపర్తి,మడకశిర,అగళి,రాయదుర్గం,కళ్యాణదుర్గం, ఉరవకొండ, గుత్తి, గుంతకల్లు, తాడిపత్రిలో జరుగుతుందన్నారు. పరీక్ష మోబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో 100 మార్కులకు జరుగుతుందని వివరించారు.

డ్రైనేజీలో చెత్తా చెదారం తొలగింపు

మురుగును శుభ్రం చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక ఈశ్వరమ్మ ఆలయంవద్ద ప్రధాన మురుగునీటి కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ పారిశుధ్య కార్మికులను పురమాయించి తొలగింప జేశారు. 'వార్త'లో శనివారం 'నిండిన ప్రధాన మురుగునీటి కాలువ..!' అన్న శీర్షికన అక్కడి ప్రజలు, భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ ప్రత్యేక కథనం వెలువడటంతో కార్యదర్శి స్పందించారు. మురుగునీటి కాలువలో మురుగుతోపాటు చెత్త చెదారం, వ్యర్థాలను శుభ్రం చేయించి నీరు ముందుకు పారేలా చర్యలు చేపట్టారు.

లింగ వివక్ష అనైతికం, అనాగరికం

-మూలగిరిపల్లి, షేక్షానుపల్లి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు

షేక్షానుపల్లి గ్రామంలో అవగాహన కల్పిస్తున్న పి.కౌకుంట్ల పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త : లింగ వివక్ష అనైతికం, అనాగరికమని ఆడ, మగ సమానమని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆరోగ్య సిబ్బంది పేర్కొన్నారు. పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వి.వి.అనిత్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామంలో, రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో మూలగిరిపల్లి గ్రామంలో లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయా పీహెచ్‌సీల హెల్త్ ఎడ్యుకేటర్లు యు.వెంకటరమణ, ఎస్.మండి.షఫీ మాట్లాడుతూ గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం, చేయడం చట్టరిత్యా నేరమమన్నారు. గర్భంలో ఉన్నది ఆడబిడ్డ అని తెలిసి కొందరు బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని దీనివల్ల సమాజంలో ఆడపిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందన్నారు. ఆడపిల్లను పట్టనిద్దాం..చదవనిద్దాం..ఎదగనిద్దాం, గౌరవిద్దామని పిలుపునిచ్చారు. షేక్షానుపల్లిలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ భావన, సీహెచ్ఓ లక్ష్మినారాయణమ్మ, సూపర్‌వైజర్ నాగరత్నమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ పవన్, ఆరోగ్య సహాయకుడు నాగరాజు, ఏఎన్ఎం వరలక్ష్మి, మూలగిరిపల్లిలో జరిగిన కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, సూపర్‌వైజర్ శ్రీధర్‌మూర్తి, ఏఎన్ఎం కోమలదేవి, ఆరోగ్య సహాయకుడు ముకుంధర్, సచివాలయ ఏఎన్ఎం లక్ష్మిదేవి, మహిళా పోలీస్ గౌసియా బేగం, వీఆర్ఓ బ్యూలా, అంగన్‌వాడీ కార్యకర్త భూలక్ష్మి పాల్గొన్నారు.

ఇసుక బండిని ఢీ కొట్టిన ఐచర్ వాహనం..

మొదటిపేజి తరువాయి... సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను ఆరా తీశారు. ఐచర్ వాహన చోదకుడు వరారయ్యాడు. అగళి మండలంలో కసాపురం సమీపంలో 544 హైవే రోడ్డు నూతనంగా ఏర్పాటైన విషయం పాఠకులకు విధితమే. హైవే రోడ్డు హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు లాంటివి ఇంకా ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రమాదాలు తరచూ జరగడానికి ఆస్కారం ఉంది. గత మూడు నెలల క్రితం రామనపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆ సమీపంలోనే ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన విషం తెలుసుకున్న జడ్పిటిసి ఉమేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని తనవంతుగా రూ.10వేల ప్రకారం 20వేలను అందజేశారు. ఎప్పుడూ జడ్పిటిసి ఉమేష్ మానవత్వాన్ని చాటుకుంటుంటారు. ఏ ప్రమాదాలు జరిగినా, ఎవరికి ఆసుపత్రి సమస్య వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేస్తుంటారు. అదే విధంగా అగళి చెరువు మరువ పారుతుండటంతో అక్కడ కల్వర్టు ధ్వంసమై రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, మూడు నెలల క్రితమే రామాపురం వద్ద ఇనుప కడ్డీలను వేయించి తాత్కాలికంగారోడ్డు నిర్మించి ప్రయాణికులకు సౌకర్యం కల్పిస్తున్నారు. జడ్పిటిసి ఉమేష్ సామాన్య ప్రజలకు, పేద ప్రజలకు సేవలు అందిస్తుంటారని అక్కడికి వచ్చిన ప్రజలు మాట్లాడుకున్నారు. ప్రమాదం జరిగిన చోటుకి తండోపతండాలుగా ప్రజలు వచ్చి మృతులను చూసి ఆవేదన వ్యక్తం చేశారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న జడ్పిటిసి

హత్యాయత్నం కేసులో ముద్దాయిలుగా తెదేపా తమ్ముళ్లు

- 6మంది అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

గుంతకల్లు, జనవరి 07 ప్రభాతవార్త

పట్టణంలోని పొట్టిశ్రీరాములు కూడలి సమీపంలో గత రెండు రోజుల క్రితం ఓ వైకాపా శ్రేణిపై జరిగిన హత్యాయత్నంకు సంబందించి కేసులో శనివారం 6మంది తెలుగుదేశం పార్టీ తెలుగుతమ్ముళ్లను ముద్దాయిలుగా అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చి 14రోజులు రిమాండ్‌కు తరలి ంచినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. సదరు సంఘటనకు సంబందించి స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. హౌసింగ్‌బోర్డులో నివాసముంటున్న హాజీ అనే వైకాపా శ్రేణి మధ్యం సేవించిన తీరులో స్థానిక పొట్టిశ్రీరాములు కూడలి సమీపంలో గల ఓ హోటల్ వద్దకు చేరుకున్నాడన్నారు. అక్కడనే ఉన్న అమీన్‌పల్లి గ్రామంకు చెందిన కె.సి.రామాంజినేయులు, అతని సోదరుడు కె.సి.హనుమన్న,బండారు నగేష్, బండారు అనిల్, బండారు రఘు తదితర బృందం అప్పటికే ఆ ప్రాంతంలో ఉన్నారన్నారు. గతంలో రామాంజినేయులు వద్ద పరిచయమున్న హాజీ రూ.3000ల నగదును రుణంగా తీసుకున్నాడని, సదరు విషయంలో వారిరువురి మధ్య వాదనలు జరిగాయన్నారు. ఇంతలో రామాంజినేయులు కోపోద్రిక్తుడై అక్కడనే ఉన్న ఓ గాజుసీసాతో బలంగా కొట్టడంతో రక్తగాయం కావడంతో మరింత దూషణలుగా వారిరువురి మధ్య చోటుచేసుకోవడంతో అక్కడనే ఉన్న సహచరులు అతనిని చితకబాదారన్నారు. విషయం తెలుసుకున్న బండారు ఆనంద్ అక్కడికి చేరుకోవడం వారిని పక్కకు పిలుచుకుని వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈక్రమంలో క్షతగాత్రుడు హాజీ రక్తస్రావంతో కిందపడగా స్థానికులు గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు పట్టణంలోని ప్రధాన వైకాపా శ్రేణులు అక్కడికి చేరుకుని హల్‌చల్ చేస్తూ కొంతమేర ఉద్రిక్త వాతావరణ ంను తలపించిందన్నారు. ఇదిలా ఉండగా జరిగిన సంఘటనతో క్షతగాత్రుడు అపస్మారకస్థితిలో ఉండటంతో మెరుగైన వైద్యసేవల నిమిత్తం వైద్యబృందం సూచనలతో కర్నూలు ఆసుపత్రికి తరలించారన్నారు. సదరు సంఘటనపై భాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదుతో శనివారం ముద్దాయిలుగా మొత్తం ఆరు మందిని కోర్టులకు హాజరుపర్చి న్యాయమూర్తి ఆదేశాల మేరకు 14రోజులు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

" ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " జ"గన్"రెడ్డి పాలన... తల్లీ...

ఒక్క అవకాశం.. మేనమామ... పెద్దకొడుకు.. అంటూ బాదుడే బాదుడు..

- మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్

పులగుట్టపల్లి గ్రామంలో " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ తదితరులు.

గుంతకల్లు, జనవరి 07 ప్రభాతవార్త

గత మూడున్నర యేళ్ల నుండి ప్రస్తుతం వరకు రాష్ట్రంలో జ"గన్"రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వపాలనలో సామాన్యుల పట్ల "భాదుడే - భాదుడు"గా ఉండటంను " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " అన్న తీరులో చూస్తున్నావా తల్లీ.. ఇప్పటికైనా మేల్కోవాలని ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయకత్వంను స్వాగతించాలని మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం తెదేపా రాష్ట్ర కమిటీ అధినేత చంద్రబాబు ఆదేశాల ఉత్తుర్వుల మేరకు చేపట్టిన " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని పులగుట్టపల్లి గ్రామంలో ఆయన ఇంటింటా పరామర్శిస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి వైకాపా ప్రభుత్వ పనితీరులో జరుగుతున్న అక్రమాలు,అవినీతి,ఆక్రమణ, అన్యాయాలతో కూడిన రాక్షసపాలన పట్ల ఆయా ఇంటి వారికి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ విశిష్టత, నాటి చంద్రన్న పాలన పట్ల అవగాహన కల్పిస్తూ ఆయన ప్రచారం సాగించారు. ఈక్రమంలోనే ఆయన వారితో ముచ్చటిస్తూ నాడు పాదయాత్ర చేపట్టి ఓవైపు ఒక్క అవకాశమంటూనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజన్నపాలన అందించేందుకు ముఖ్యమంత్రిని చేయాలంటూ ప్రచారం సాగించారన్నారు. ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి అదిగో నవరత్

గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షా కేంద్రం తనిఖీ

అనంతపురం క్రైం, జనవరి 7 ప్రభాతవార్త

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప

జిల్లాలో ఆదివారం జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల్లో భాగంగా నగరంలో జెఎన్‌టియు పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప పరిశీలించారు. పరీక్షలు జరిగే 26 కేంద్రాల వద్ద పకడ్బందీగా బందోబస్తు,తదితర చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాలకు వంద మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూయించాలని, ఎలెక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలకు తీసికెళ్లకుండా తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఇన్‌చార్జ్ డీఎస్పీ మహబూబ్ బాషా, వన్‌టౌన్ సిఐ తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవో ప్రతిపక్షాలకేనా.. వైసీపీకీ వర్తించవా..?

నిరసన తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ ఆదేశాల మేరకు ర్యాలీలు సభలు ప్రదర్శనలు నిర్వహజంచరాదని జారీ చేసిన చీకటి జీవో కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే వర్తిస్తుందనేలా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఈ మేరకు శనివారం జనసేన పార్టీ శ్రేణులు నగరంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్రగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జీఓ వినతిపత్రం అంజదేసి మోకాళ్లతో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కుమ్మర నాగేంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న గొంతు నొక్కి చీకటి జీవోను జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అని మండి పడ్డారు. సీఎం జగన్‌కు తన నిరంకుశ వైఖరితో తెచ్చిన చీకటి జీవో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ అనసూయ, జిల్లా కమిటీ సభ్యులు సంజీవరాయుడు, రాపా ధనుంజయ్, కిరణ్‌కుమార్, సిద్దు, పురుషోత్తంరెడ్డి, విజయ్‌కుమార్, ముప్పూరికృష్ణ, నగర కమిటీ సభ్యులు జక్కిరెడ్డి, ఆదినారాయణ, మేదర వెంకటేష్, దరాజ్‌భాషా, హుస్సేన్, విశ్వనాథ్, రాజేష్‌ఖన్నా, లాల్‌స్వామి, సంపత్, నెట్టికంటి హరీష్, ఆకుల అశోక్, మంగళ కృష్ణ, మండల అధ్యక్షులు తోట ఓబులేసు, ఎర్రిస్వామి కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్‌కుమార్, నాయకులు పవనిజం రాజు, శ్రీనివాస్, వడ్డే వెంకటేష్, నజీమ్, హిద్దూ, హరీష్, సాధిక్, మల్లీ పాల్గొనడం జరిగింది.

పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా రంగోలీ ముగ్గుల పోటీలు

ముగ్గులను పరిశీలిస్తున్న చైర్మన్ పల్లె కిషోర్, పల్లె సిందూర

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం, రుద్రంపేటలోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సందర్భంగా శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పివికెకె ఇంజినీరింగ్ అన్ని విభాగాల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని, సాధారణ ముగ్గులే కాకుండా ముగ్గుల్లో కూడా ఎన్నో సందేశాత్మక, పర్యవరణహితమైన, రసాయన రహిత ముగ్గులు వేసి వీక్షకులను ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ పల్లె కిషోర్ మాట్లాడుతూ.. సాధారణంగా ముగ్గులతోనే పండగలకు కళ వస్తుంటుంది. సంక్రాంతి సందర్భంలో పెట్టే ముగ్గులు దీనికి ఉదాహరణ. కార్తీకమాసం మొదలుకుని సంక్రాంతి పూర్తి అయ్యేంత వరకు ముగ్గులతో ముంగిళ్లను ఊరంతానింపుతూ ఉంటారు. సంక్రాంతి ముగ్గులను బంఇ పూల రేకులతోను, గొబ్బెమ్మలతోను అలంకరిస్తారు. నిత్యజీవితంలోని ప్రతి అంవాన్ని కళాత్మకంగా తీర్చిదిద్దట ం మన భారతీయుల విశిష్టత. అందుకే ముగ్గ చల్లటాన్ని కూడా అందంగా, ఆకర్షనీయంగా, కళాత్మకంగా మలచారు. అంతేకాకుండా పింపిణీతో ముగ్గులు వేసి చీమలకు ఆహారం అందజేయటం కూడా సనాతన సంప్రదాయమని, మన జాతీయ ప్రాచీన సాంప్రదాయలను గౌరవించాలని, మన దేశ సంస్కృతికి అనుగుణంగా నడుచుకోవాలని, పెద్దలను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పల్లె సింధూర, కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.రాఘవేంద్ర ప్రసాద్, ఏఓ మనోహర్‌రెడ్డి, ఎంబిఏ అధ్యాపకులు దీపిక తదితరులు పాల్గొన్నారు.

భావి ఇంజినీరు మృతి బాదాకరం

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో

చరణ్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న భావి ఇంజినీరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు, చియ్యేడు సింగిల్ విండో అధ్యక్షులు పూలకుట శివారెడ్డి కుమారుడు చరణ్‌రెడ్డి ఈ నెల 5న బెంగుళూరు నుంచి బైకులో వస్తూ బాగేపల్లి సమీపంలోరోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన చరణ్‌ను బెంగుళూరులోని కార్పోరేట్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, బెంగుళూరుకు వెళ్లి చరణ్‌రెడ్డిని పరామర్శించారు. పూలకుంట శివారెడ్డితో మాట్లాడి ఓదార్చారు. వైద్యులతో మాట్లాడారు. పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం చరణ్‌రెడ్డి చనిపోయాడు. మరణవార్త విన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

చీకటి జిఒను రద్దు చేయాలి

ప్రవీణ్‌కుమార్

నార్పల రూరల్, జనవరి 7 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటడానికి సభలు, సమావేశాలు వేదికలుగా నిలుస్తాయని వాటిని నిషేధిస్తూ కక్షపూరితంగా ప్రవేశపెట్టిన జిఒనెంబర్-1ని వెంటనే రద్దు చేయాలని జనసేన నాయకులు కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలన జిఒలను తిరగదోడి ప్రతిపక్ష నాయకులను అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని హరించేలా జిఒ వుందని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇలాంటి జిఒలను తీసుకొచ్చి వుంటే పాదయాత్ర చేసేవారా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేవారా అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి తన ముఖ్యమంత్రి పీఠం పోతుందని ఇలాంటి చీకటి జిఒలను తీసుకొస్తున్నారన్నారు. వెంటనే ఈ చీకటి జిఒను రద్దు చేయాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి వుంటుందని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనంత లక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి సంబరాల్లోని దృశ్యాలు

ఎస్కేయూ, జనవరి 7 ప్రభాతవార్త

పట్టణంలోని ఇటుకలపల్లిలోగల అనంత లక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చైర్మన్ అనంత రాముడు, వైస్ చైర్మన్ రమేష్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. తెలుగు వారు ఎంతో వైభవంగా జరుపుకునే పండుగలలో సంక్రాంతి ఒకటని, ఇది తెలుగు దనానికి ప్రతీక అయిన పర్వం అని పేర్కొన్నారు. అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. సంక్రాంతి శుభవేళ తెలుగు సంస్కృతి వివిధ రూపాలలో ప్రత్యక్షమవుతుందని, సజీవ చైతన్యంతో, మనోహరంగా తొనికిసలాడుతుందని తెలియజేశారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో చిన్నారుల వేషధారణలు, డూడూ బసవన్నల చేత సన్నాయి మేళం, గంగిరెద్దుల ద్వారా సీతారాముల కళ్యాణం, తెలుగుదనం ఉట్టిపడేలా కోలాట నృత్యం, గొబ్బెమ్మ పాటలకు పిల్లలు లయబద్ధంగా నృత్యం చేశారు. పిల్లలు గాలిపటాలను ఎగరవేయటం వంటి కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. అనంతరం చైర్మన్ దంపతులు పిల్లలకు భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఏఓ నరసింహరావు, ప్రిన్సిపాల్‌డాక్టర్ నలిని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిసి సంఘాల బలోపేతంకు కృషి చేద్దాం

- బిసి సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్

బిసి సంక్షేమ సంఘం కమిటీ నియామకం చేపడుతున్న బిసి రమేష్‌గౌడ్

అనంతపురం సిటీ, జనవరి 7 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిసి సంఘాల బలోపేతానికి కృషి చేద్దామని బిసి సంఘాల జేఏసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర ఆధ్వర్యంలో జిల్లాకమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన కమిటీ ఆధ్వర్యంలో బిసి సంక్షేమ సంఘం మరింత బలోపేతమై బిసిల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా జీలాన్‌బాషా, జిల్లా కార్యదర్శిలుగా శ్రీనివాస్‌బాబు, నాగరాజు, జిల్లా ప్రచార కార్యదర్శిగా మధు, రాప్తాడు నియో జకవర్గ ఉపాధ్యక్షులుగా నాగరాజు, అనంతపురం నగర ఉపాధ్యక్షులుగా అశోక్ కుమార్, కార్యదర్శిగా రాం ప్రాసద్, ఖుర్దూష్, ఆరిఫ్, సహాయ కార్యదర్శిగా సర్వేశ్వరచార్యులు, బుక్కరాయసముద్రం మండల ఉపాధ్యక్షులుగా మహబూబ్ బాషాలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో రాష్ట్రనేతలు, జిల్లా నేతలు పాల్గొన్నారు.

భూకబ్జాలను అడ్డుకుని పేదలకు స్థలాలను ఇప్పించండి

- సిపిఎం నగర కమిటీ నేతలు

నిరసన తెలియజేస్తున్న సిపిఎం నేతలు తహశీల్దారు కార్యాలయం వద్ద

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ రాజీవ్ కాలనీ పంచాయితీలో సర్వే నెంబర్ 4/7ఎ 4/7బి 4/8ఎ 4/8బి ఈ సర్వే నంబర్లు గల ప్రభుత్వ భూమిలో పేదలందరికీ ఇంటి స్థలాల కోసం గుడిసెలు వస్తే భూ కబ్జా దారులు ఓర్వలేక శనివారం తెల్లవారు జామున వేసుకున్న గుడిసెలన్నీ పీకేసి కోట్ల రూపాయలు విలువ చేసే భూములు కబ్జా చేసి కోట్లు చేతులు మార్డం జరిగింది. ఇటువంటి ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వా స్వాధీనం చేసుకుని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని శనివారం అనంతపురం తహశీల్దారు కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు వలి ప్రకాష్‌రెడ్డి, మసూద్ వెంకట్, నారాయణబాబు, వెంకటేష్, నాగభూషణం, రాజు, జీవరత్నం, రామాంజినేయులు, రాజు దేవా, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న నేతలు

ఎకరాకు 50 లక్షల చెల్లించాలి

-ఇళ్లకు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలి

సమావేశంలో మాట్లడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప

బుక్కరాయసముద్రం జనవరి 7 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రోటరీపురం,కొర్రపాడు గ్రామాల్లో 544 డి రోడ్డు నిర్వాసితులైన వారికి ఎకరాకు 50లక్షలరూపాయలు ఇళ్లకు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని నిర్వాసితుల తరుపున కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప ఆర్డిఓకు వినతి పత్రం సమరించారు.శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యలయంలో భూములు ఇళ్ల కోల్పోయిన వారితో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం మండల తహశీల్దార్ మోహన్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప మాట్లడుతు అనంతపురం నుండి బోగసముద్రం వరకు 69 కిలోమీటర్లు రోడ్డు విస్తరణ పనులకు సంబందించి 2018 లో గెజిట్ నోటిఫికేషన్ అప్పటి ధరలకి ఆధారంగా నష్టపరిహారం 8లక్షల 75వేలరూపాయలకు నిర్ణయించారు. ఇప్పటికి 5 సంవత్సరాలు అయింది. భూముల విలువలు పెరిగాయి అదే విధంగ ఇల్లు కోల్పోయినటువంటివారికి ప్రభుత్వం ఇంటిస్థలంలో పాటు ఇల్లు మంజూరుచేయాలని కోరారు.2014లో చేపట్టిన రోడ్డు నిర్వాసితులకు ఇంకా 30 మందికి నష్ట పరిహారం రావాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు రైతు సంఘం జిల్లా నాయకులు శివారెడ్డి, కుళ్ళాయప్ప, పుల్లయ్య,సంజీవరెడ్డి,నిర్వాసితులు ఉల్లికంటి నారాయణస్వామి, లక్ష్మినారాయణ, మునెప్ప, శివారెడ్డి,కృష్ణ, రత్నమ్మ, రాము, నెట్టికల్లు తదితరులు పాల్గొన్నారు.

నాడు తెదేపా పాలనలో వేసిన సిమెంట్ రోడ్లుపైనే నేడు తిరుగుతున్నారు..!

- కనపడలేదా..ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

-ప్రశ్నించిన మండల కన్వీనర్ శ్రీనివాసులు,తెదేపా నాయకులు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

ఆత్మకూరు జనవరి 7 ప్రభాతవార్త

గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేప్పాట్టామని,గ్రామంలో తెదేపా పాలనలో వేసిన సిమెంట్ రోడ్లుపై నిన్న మీరు ఇంటింటికి తిరిగారని,గ్రామాభివృద్ధి కనపడలేదని మండల కన్వీనర్ శ్రీనివాసులు,తెదేపా నాయకులు ప్రశ్నించారు.శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో పలువురు టిడిపి నాయకులు రంగంపేట గ్రామంలో టిడిపి పాలనలో జరిగిన అభివృద్ధి పనులపై మాట్లాడారు.శుక్రవారం రంగ ంపేటలో ఎమ్మెల్యే పర్యటిస్తూ గ్రామంలో ఏమి అభివృద్ధి జరగలేదని పేర్కోనడం విడ్డూరంగా ఉందని ఏద్దేవాచేశారు.గ్రామంలో గల సన్న,చిన్నకారు రైతులకు ఇన్సూరెన్స్,ఇన్‌పుట్ సబ్సిడీ,రైతు రణమాఫీ క్రింద 50 వేలు రూపాయాలు వరకు అప్పు ఉన్న వారికి రుణమాఫీ చేశామని,స్వయం సహాయక సంఘాల్లో ఉన్న ప్రతి మహిళా సభ్యరాలకు రెండు విడతలుగా ఒక్కొక్కరికి 20 వేలు రూపాయలు పసుపు,కుంకుమ ద్వారా అందించామన్నారు.గ్రామంలో నిర్మించిన సిసిరోడ్లు,మురుగు కాలువ నిర్మాణాలు,స్కూల్ బిల్డింగ్,ప్రహారీగోడ నిర్మాణం,చెరువు కట్టకు మరమ్మత్తు పనులు చెప్పటినవి మీకు కనపడలేదా అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై మండిపడ్డారు.పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా స్కూల్‌కు టేబుల్లు ఎర్పాటు,మంచినీరు వాటర్‌ప్లాంట్,హైమాస్ లైట్లు ఏర్పాటు చేసినవి కనపడలేదన్నారు.గ్రామంలోని వివిధ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కార్పోరేషన్ల్ దా్వారా రణాలు వందలాది మందికి అందించిన ఘనత మాజీ మంత్రి తెదేపా నాయకురాలు పరిటాల సునీతని కొనియడ్డారు.గొర్రెల కాపరులు సంక్షేమానికి గొర్రెల కాపరుల సహకార సొసైటీని ఏర్పాటు చేసి వారికి రుణాలు అందించి వారి అభివృద్ధి తోడ్పాటుపడ్డామన్నారు.మీ ప్రభుత్వంలో రంగంపేటలో చేసిన అభివృద్ధి చేప్పాలని,ఎన్నికలు రావడంతో నిలిచిన గ్రామ మెయిన్‌రోడ్డు,డైనేజ్ నిర్మాణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యేపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రేనాటి శ్రీనివాసరెడ్డి,మాజీ డీలర్ లక్ష్మినారాయణరెడ్డి,పంపనూరు గ్రామ కమిటీ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి,మండల బిసి సెల్ ఉపాధ్యక్షులు ఈడిగ ఈశ్వరయ్య,తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

వేడుకల్లో పాల్గొన్న ఏజిఎం సుబ్బారెడ్డి

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

నగరంలోని హౌసింగ్‌బోర్డులో ఉన్న శ్రీచైతన్య స్కూల్ (ఏటీపీ యిుట్)లో శనివారం ప్రీ సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజిఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సంక్రాంతి గురించి విద్యార్థులకు తెలియజేశారు.సూర్యుడు మకర సంక్రాంతిలో ప్రవేవించే రోజున మకర సంక్రాంతి అంటారని, అలాగే ముఖ్యంగా పంట చేతికి వచ్చిన ఆనందంతో రైతులు ఈ పండుగను జరుపుకుంటారని, కాబట్టి రైతుల పండుగ సంక్రాంతి పండుగ అని, ఈ సంక్రాంతిని పల్లె ప్రజలు మూడు రోజుల పాటు జరుపుకుంటారని, మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ ఈ విధంగా రైతులు ఈ సంఱకంతి పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నేత్రావతి, డీన్ అరుణ కిరణ్, కోఆర్డినేటర్ తిరుమలేశ్వర్, సబిత, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జులు దేవికృప రామదేవి, టీచర్లు పాల్గొన్నారు.

పామురాయి బ్రాంచిలోః నగర శివారు పామురాయిలోని శ్రీచైతన్యలో నివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఏజిఎం సుబ్బారెడ్డి, సమీనా ఖాన్ అతిథులుగా హాజరై చిన్నారులు గాలిపటాలతో హరిదాసు, గంగిరెద్దులతో, సాంప్రదాయ పద్ధతిలో ఎద్దుల బండి మీద ఊరేగిస్తూ స్వాగతం పలికారు. ఏజిఎం సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.చిన్నారులకు భోగి పండ్లు పోసి వారి భవిష్యత్తు బాగుండాలని అందరినీ ఆశీర్వదించారు. అనంతరం ముగ్గులు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నారులు నృత్యాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిముల్లా రాయుడు, ఓబిరెడ్డి ధరియవలి, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ వంశీ ప్రియ, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రబి సీజన్‌లోఎరువుల యాజమాన్యం తప్పనిసరి

- మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ

రైతులతో మాట్లాడుతున్న ఏఓ చిన్నమ్మ

శింగనమల, జనవరి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని సలకం చెరువు, రాచేపల్లి రైతు భరోసా కేంద్రాలను శనివారం మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె సలకం చెరువు గ్రామంలో ప్రభాకర్ అనే రైతు వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ.. రబి సీజన్‌లో ఎరువుల యాజమాన్యం తప్పనిసరి పాటించాలని, ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 నుంచి 5 టన్నుల సేంద్రీయ ఎరువులు వేయాలి, మొత్తం బాస్వరం, పొటాష్ ఎరువులను విత్తే సమాయంలోనే వేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రాజేశ్వరి, జయలక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన నారాయణ స్కూల్ విద్యార్థి

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

నేపాల్‌లోని పోక్రా పట్టణంలో గత ఎడాది డిసెంబర్ 30,31, ఈనెల 1,2 తేదీలల్లో జరిగిన ఇంటర్నెషనల్ టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీల్లో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థిని నారాయణస్కూల్ ఏజిఎం రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ నీలిమా, డీన్ సురేష్ కలిసి శనివారం అభినందించారు. అలాగే సన్మానం కూడా చేశారు. ఇందులో టెన్నిస్‌బాల్ క్రికెట్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి చందన అన్వర్ బాషా సర్టిఫికెట్ ప్రదానం చేస్తూ క్రీడాకారున్ని అభినందించి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో టెన్నిస్‌బాల్ క్రికెట్ క్రీడ అభివృద్ధి చెందుతుందన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

బోనగిరి వరప్రసాద్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలి.

భార్య శోభ,మిత్రులతో కలసి అన్నదానం చేస్తున్న వరప్రసాద్‌రెడ్డి.

అనంతపురం రూరల్, జనవరి07ప్రభాతవార్త:

మిత్రులతో కలసి కేక్ కట్ చేస్తున్న దృశ్యం

రాప్తాడు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ వరప్రసాద్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవించాలని బోనగిరి కుటుంబ సభ్యులు, మిత్రులు, వైకాపా నాయకులు తెలిపారు. వరప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఆయన నివాసంలో బోనగిరి కుటుంబ సభ్యులు,మిత్రులు రాప్తాడు నియోజకవర్గ వైకాపా నాయకులు కలిసి ఆయనకు పుష్పగుచ్చాలు అందించి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ వరప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని వైకాపా నాయకులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. వరప్రసాద్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందని బోనగిరి కుటుంబ సభ్యులు,మిత్రులు,వైకాపా నాయకులు అన్నారు. అనంతరం ఆయన భార్య బోనగిరి శోభ,మిత్రులతో కలసి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి 250 మంది రోగులకు అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో మిత్రులు చైతన్యకుమార్‌రెడ్డి, సాయి కుమార్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి,ఓబిరెడ్డి,నిఖీల్‌కుమార్‌రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,పెద్దిరెడ్డి, రాజశేఖర్,రూరల్,నియోజకవర్గ వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పంతుల కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం

అనంతపురం రూరల్, జనవరి07ప్రభాతవార్త:

సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాయకులు

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలోని పంతుల కాలనీలో సిసి రోడ్డు లేక ప్రజలు వర్ష కాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతుండంతో ఈ విషయం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి పోవడంతో ఆయన వెంటనే పంతుల కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,స్థానిక ఎంపిటిసి నారాయణమ్మ. అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని నాయకులు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆందోళన

నార్పల రూరల్, జనవరి 7 ప్రభాతవార్త

ఆందోళన చేస్తున్న దృశ్యం

మండలంలోని బి.పప్పూరు గ్రామంలోని బాలయోగి బాలుర గురుకుల పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కరించాలని విద్యార్థులు శనివారం రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా తాగున

04ATP13_04ATP13.qxd 07-01-2023 PM 10:44 Page 1

పేదల అభివృద్ధి సీఎం జగనన్న అజెండా - మంత్రి

ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్

శెట్టూరు, జనవరి 7 ప్రభాతవార్త

శెట్టూరు నవరత్నాలు సంక్షేమ పథకాలు ద్వారా గ్రామీణ ప్రజల సుఖ సంతోషాలతో ఉన్నారనిరాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు. శనివారం ఎర్రబోరెపల్లి కంబాలపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత ం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు, చిటమ్మ, జడ్పిటిసి మంజునాథ్, మండల కన్వీనర్ శివన్న, ఎంపిటిసిలు ఘనంగా స్వగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందిందని ఆమె తెలియజేశారు. విద్య, వైద్య రంగాల్లో మన రాష్ట్రం ముందడుగు ఉందని ప్రజలకు వివరించారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి చేస్తున్నామని విద్యార్థుల భవిష్యత్ తరాల కోసమే నాడునేడు పథకం ద్వారా అనేకమైన అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. వైఎస్ఆర్సిపి ఫ్యామిలీ డాక్టర్కార్యక్రమం ద్వారా గ్రామంలో 104 ద్వారా అనేకమైన చికిత్సలు గ్రామ ప్రజలకు అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని అందిస్తున్న పథకం అన్ని కూడా గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు. ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. అయితే వాటి ద్వారా ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తీన్మార్ తిమ్మరాజు, లక్ష్మినాగరాజు, ఈరన్న, విరుపాక్షిగౌడ్, ఎంపిటిసి గీతమ్మ, మాజీ సర్పంచు రమేష్, శ్యాంసుందర్చౌదరి, సోమశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ గొర్ల గంగాధర్, డిప్యూటీ తహశీల్దారు మహేశ్వర్రెడ్డి, ఇన్చార్జ్ ఎంపిడిఓ గంగావతి, ఆర్డబ్ల్యూజే సురేంద్ర, ఎఈ జయకృష్ణ, ఇంజినీర్ కాంచన, విద్యాశాఖ శ్రీధర్, ఏపిఓ రమేష్, ఏఈఓ ఆంజినేయులు, హార్టికల్చర్ అధికారి గౌసియాబేగం, ఏపీఎం సర్దానప్ప, వైసీపీ నాయకులు ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భావం

- చంద్రబాబు తన హాయంలో దోచుకోవటం.. దాచుకోవటంతోనే సరిపెట్టారు
- సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు దరికి చేరుస్తున్న ఘనత జగన్కే దక్కుతుంది
- మరోసారి జగన్తో పాటు నన్ను ఆశీర్వదించండి - గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, జనవరి 07 ప్రభాతవార్త

ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భవించిందని ఈనేపద్యంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తుండటం ద్వార వారంతా సుభిక్షంగా ఉన్నారని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో ఎంపీపీ భోగాతి మురళీమోహన్రెడ్డి అద్యక్షతన ఎంపిడిఓ ప్రభాకర్ ఆద్వర్యంలో శనివారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తన హాయంలో దోచుకోవటం దాచుకోవటానికే ప్రాధాన్యతనిస్తూ జన్మభూమి కమిటీలను రూపొందించి లంచం లేనిదే సంక్షేమ పథకాలను అందించిన పాపానపోలేదని ఆరోపించారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకుంటున్న చంద్రబాబునాయుడు ఎలాగైనా అధికారాన్ని చేపట్టాలని నానా యాగీ చేస్తున్నారని అయినప్పటికీ ఆయనను ప్రజలు నమ్మకపోవటంతో తాము అధికారాన్ని చేపడుతే మా తడాఖా చూపిస్తాం.. మీ అంతు చూస్తామని అధికారులు, వైసీపీ నాయకులపై బెధిరింపుల ధోరణని అవలంభిస్తుండటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. జగనన్నతోనే ప్రజాభ్యున్నతి సాధ్యం అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుసూ ్త ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను అమలు చేస్తున్న జగన్మోహన్రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం గర్వకారణం అని తెలియజేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన స్వర్గీయ వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రాష్ట్రాన్ని అదర్శవంతంగా తీర్చిదిద్దుతూ అన్నివర్గాలకు అర్థికంగా చేయూతనందిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్గా మారిన జగన్మోహన్రెడ్డితో పాటు నన్ను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రజలను అభ్యర్థించారు. వైస్ఎంపీపీలు నక్కా సౌభాగ్యమ్మ, కాయల మహేష్, ఎంపీటీసీ సభ్యులు మజ్జిగ రాజశేఖర్, సర్పంచు నారాయణస్వామి, వైసీపీ రూరల్ కన్వీనర్ నారాయణరెడ్డి, గుత్తి మార్కెట్యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, కిసాన్సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్రెడ్డి, రాష్ట్ర మైనార్టీసెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బిబిఎస్ ఆసిఫ్, నాయకులు జానకిరామిరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, జోజోడే కుమార్, నీలూరు రమణారెడ్డి, హరినాథ్రెడ్డి, అనుంపల్లి సూరి, తవిశెల కృష్ణారెడ్డి, మునగల రంగనాయకులు, పార్వతీశ్వర్రెడ్డి, నక్కా ఓబుళేసు, రామచంద్ర, నాగేశ్వర్రెడ్డి, రజాక్, సాలెహా, రామచంద్రారెడ్డి, ఆనంద్రెడ్డి, వేణుగోపాల్రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

అవే సంస్థ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

- బహుమతులు ప్రధానం చేసిన మాజీ శాసనసభ్యులు ప్రభాకర్చౌదరి దంపతులు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి , బహుమతులను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త

అనంతపురం నగరానికి ముందే సంక్రాంతి శోభ వచ్చింది. శనివారం ఆవే సంస్థ ఆధ్వర్యంలోమాజీ శాసనసభ్యులు ప్రభాకర్చౌదరి సహకారంతో ముత్యాల ముగ్గుల పోటీలు ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు. మహిళలు పోటీపడి ముగ్గులు వేశారు. ఆర్ట్స్ కళాశాల మైదానం రకరకాల రంగవల్లులతో నిండిపోయింది. 300 మంది మహిళలు హాజరై రకరకాల రంగవల్లులను వేశారు. అందంగా వేసి వాటికి రంగులను అద్దారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులతోపాటు కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేశారు. న్యాయ నిర్ణేతలు రంగవల్లులను పరిశీలించి విజేతలను నిర్ణయించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు అవే సంస్థ వ్యవస్థాపకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత యువతపై ఉందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోకూడదన్నారు. ప్రాచీన కాలం నుంచి ముగ్గుల సంప్రదాయం వస్తోందన్నారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి ఇంటి ముందు అందమైన రంగవల్లులతో గొబ్బెమ్మలతో అలంకరిస్తారని పేర్కొన్నారు. ముత్యాల ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేయడం అభినందనీయం అన్నారు. మన సంస్కృతిలో భాగంగా ముగ్గులు వేయడం మహిళలు మరవరాదన్నారు. అనంతరం పోటీలలో ప్రథమ బహుమతి 6వేలు, ద్వితీయ బహుమతి 4వేలు, తృతీయ బహుమతి 3వేలు, మాజీ శాసనసభ్యులు ప్రభాకర్చౌదరి, ఆయన సతీమణి విజయలక్ష్మి, కోడలు హర్షిని చేతుల మీదుగా అందించారు. పాల్గొన్న మిగతా మహిళలందరికీ హాట్ బాక్స్లు పంపిణీ చేశ్శారు. కార్యక్రమంలో మహిళలందరికీ భోజన సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం

నిబంధనల వాత..పరిశ్రమల మూత



13 పరిశ్రమలపై కాలుష్య నియంత్రణ మండలికి రైల్వే శాఖ చేసిన ఫిర్యాదు



కోర్టు విధించిన పరిమితి దాటినా నిరభ్యంతర పత్రాలు సమర్పించలేదంటూ విద్యుత్తుశాఖ తాఖీదులు

కాలుష్య కారక పరిశ్రమలకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్న అధికారులు

మొదటిపేజి తరువాయి...చేసేవారు ఉన్నారు. గత ప్రభుత్వ పట్టింపులేని విధానంతో ప్రభుత్వానికి పావలా..మోసానికి ముప్పావలా అనే రీతిన వీరి దందా కొనసాగింది. ఇటీవల సంబంధిత అధికారుల అప్రమత్తతతో వీరి దోపిడీ బహిర్గతమైంది. దీంతో మరింత అప్రమత్తమైన గనులశాఖ అధికారులు అసలైన దొంగలను పట్టుకోవడానికి ఎమ్డీఎల్ యజమానులందరూ వారి లావాదేవీలకు సంబంధించిన దస్త్రాలు వారం రోజుల గడువులో అందజేయాలని తాఖీదులు జారీ చేశారు. అయితే మూడున్నర నెలలయినా సదరు దస్త్రాలు అందజేయక పోవడంతోనే ఎమ్డీఎల్లను లాక్ చేయాల్సి వచ్చిందని, అయినప్పటికీ ఇంకా కొందరు నేటికీ దస్త్రాలు అందజేయలేదని అధికారులు వాపోతున్నారు.

ఃమూడంటే ముప్పై....నాలుగంటే నలభై..! : ఈ నకిలీ ట్రాన్సిట్ఫారాల సృష్టిలో కొందరు యజమానులు వ్యవహరించిన తీరు ఆశ్చర్యానికి గురి చేస్తోంది. లారీల్లో రవాణా చేసేది 30టన్నులైతే 3టన్నులు గానూ, 40 టన్నులైతే 4 టన్నులుగానూ మార్ఫింగ్ చేసి ప్రభుత్వానికి టోకరావేస్తుండటం ఉన్నతాధికారులను సైతం విస్మయపరుస్తోంది. మరి కొందరు ఘనులు అంత పెద్ద లారీల్లో 0.1 టన్నులు కూడా రవాణా చేస్తున్నట్లు ట్రాన్సిట్ ఫారాల మార్ఫింగ్కు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కర్నూలు జిల్లాకు సరిహద్దున ఉన్న ఓ ఎమ్డీఎల్ యజమాని అటుడోన్కు, ఇటుపెద్దవడుగూరు మండలానికి ఇంకా అక్రమంగా తన సరుకును రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఃఅరికట్టే క్రమంలో అవస్థలకు గురి..! : అక్రమార్కుల అక్రమాలను అరికట్టే క్రమంలో సక్రమంగా ఉన్నవారు కూడా అవస్థలకు గురి కావాల్సి వస్తోంది. నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న ఎమ్డీఎల్ దస్త్రాలు అందజేయమని గనుల శాఖ అధికారులు కోరవడంతో పరిశ్రమల యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు, సిబ్బంది కూడా వీటిని పరిశీలించడానికి అవస్థలు పడాల్సి వస్తోంది. సక్రమార్కుల దస్త్రాలు త్వరితగతిన పూర్తిచేసి, వారి వ్యాపారాలు పున: ప్రారంభించుకోవడానికి సహకరించమని చెబుదామనే ఆలోచనలో ఉన్న నియోజకవర్గ ప్రతినిధి చర్యలను విమర్శిస్తూ ప్రత్యర్థులు ప్రతి చర్యలు చేపడుతుండటం పరిశ్రమల యజమానుల పాలిట శాపంగా మారాయి ప్రత్యర్థుల చర్యలను ఏ ఒక్క పరిశ్రమ యజమాని హర్షించకపోవడం గమనార్హం.

నకిలీ కంది విత్తనాలతో నట్టేట మునిగిన రైతులు..!

అనంతపురంలో తాము విత్తనం కొన్నట్లు రసీదులు చూపుతున్న బాధిత రైతులు

మొదటిపేజి తరువాయి... వన్నూరమ్మ (3.5 ఎకరాలు), బాలయ్య (3 ఎకరాలు), అంజి (5 ఎకరాలు కౌలుకు), ఎర్రిస్వామి (5 ఎకరాలు కౌలుకు), కాడన్న (5 ఎకరాలు సొంతం 3 ఎకరాలు కౌలు), వంశీ (5 ఎకరాలు), సమురు ఎర్రిస్వామి (4 ఎకరాలు సొంతం, 8 ఎకరాలు కౌలుకు) మాట్లాడుతూ వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టామని తమకు నకిలీ విత్తనాలు అంటగట్టిన దుకాణంపై చర్యలు తీసుకొని పరిహారం ఇప్పించాలని కోరారు.

జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతాం : నకిలీ విత్తనాలతో తాము నష్టపోయామని న్యాయం చేయాలని వై.రాంపురం గ్రామానికి చెందిన 20 మంది రైతులు పట్టణంలోని స్థానిక కార్యాలయంలో ఏడీఏ పద్మజను కలిసి వేడుకున్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డితో కలిసి ఏడీఏను కలిసిన వారు అనంతపురంలో విత్తనం కొన్న రసీదులను అందించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ పంట పరిశీలన అనంతరం విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. శాస్త్రవేత్తలు గ్రామంలో పర్యటించి రైతులు సాగు చేసిన పంట నకిలీ విత్తనాలతోనే నష్టపోవాల్సి వచ్చిందా అన్న విషయమై పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి శశికళ ఉన్నారు.

నిత్యం వివాదాలే.. ప్రభాకర్ చౌదరి నైజం

మొదటిపేజి తరువాయి...అయిన తర్వాత జిల్లా అధికారులు నిర్ణయం మేరకు ఏర్పాటు చేయాలని సంకల్పించామన్నారు. మరో15 రోజుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయాలని చర్యలు తీసుకుంటున్న సమయంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఫెర్రర్ విగ్రహం ఏర్పాటు పేరిట డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. ఫాదర్ఫెర్రర్ అంటే జిల్లా వాసులతోపాటు తమ కుటుంబానికి కూడా అభిమానం, గౌరవం అని వారి కుటుంబంతో మాకు ఆత్మీయ అనుబంధం ఉందని పేర్కొన్నారు. కేవలం అదే ప్రాంతంలో విగ్రహం పెడతారని తెలిసి కూడా నేనే పెట్టించానని బిల్డప్ ఇచ్చుకునేందుకు ప్రచార ఆర్బాటానికి ప్రభాకర్ చౌదరి పనిచేస్తున్నారని విమర్శించారు. గతంలో నగరంలో ఎన్హెచ్రోడ్డు ఉంటే టీడీపీనేతలు మొత్తం వ్యాపారాల కోసం ఎన్హెచ్రోడ్డును స్టేట్ హైవేకు మార్పించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్టేట్ హైవేలను తిరిగి ఎన్హెచ్లోకి మార్పించి గుత్తిరోడ్డును నాలుగు వరుసల రహదారిగా పనులు మంజూరు చేయించి కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా పనులు సైతం పూర్తి చేశామన్నారు. అదే విధంగా పంగల్ రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు నగరం మీదుగా 4లైన్రోడ్డును మంజూరు చేయించడమే కాకుండా పనులను కూడా వేగవంతంగా పూర్తి చేస్తున్నామని, మార్చి నాటికి ఫ్లైఓవర్ పనులను సైతం పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్చౌదరి తానే ఆ పనులను మంజూరు చేయించానని చెప్పుకుంటున్నారని, అలా చేయించి ఉంటే గత ఎన్నికల సమయంలో కానీ ప్రతి ఏటా ఆయన విడుదల చేసిన శ్వేతపత్రాల్లో కానీ ఎందుకు వాటి ప్రస్తావన తీసుకురాలేక పోయారని ప్రశ్నించారు. ప్రభాకర్ చౌదరి ఆలోచనలు ఎప్పుడు వంకర టింకరేనని ఎద్దేవా చేశారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాన్ని మాజీ ఎమ్మెల్యే చేస్తున్నారని, ప్రజలంతా ఈ అవశాన్ని గమనించాలని సూచించారు. ఇలాంటి వారు ఎన్నికుట్రలు చేసినా ప్రజా మ ద్దతు ఉన్నంత కాలం ఏమీ చేయలేరని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధిని ఆపే ప్రసక్తి లేదని ప్రజలు కూడా సహకారం అందించాలని సూచించారు. నగరంలోని 50 డివిజన్లలో టీడీపీకి ఒక్క స్థానం లేకుండా తమను ప్రజలు ఆశీర్వదించారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయమని ఎమ్మెల్యే అనంత స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్రెడ్డితోపాటు పలువురు కార్పోరేటర్లు, డైరెక్టర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలుకుతున్న వైకాపా నాయకులు

గొండ్లపెంట, జనవరి 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మలమీదపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని కోటూరు, అరమడకవారిపల్లి, కుమ్మరవాండ్లపల్లి, కరణం వారిపల్లి గ్రామాల నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొదటగా గ్రామ ప్రజలు గజమాలతో సత్కరించి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడం జరిగింది. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకి వచ్చిన సమస్యలలో కోటూరు గ్రామం నందు నీటి సమస్య ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎంపిడిఓతో మాట్లాడి సత్వరమే ఈ సమస్యలను పరిష్కరించాని ఆదేశించారు. సిమెంట్ రోడ్డులు వేయించాలని ఎమ్మెల్యేను అడగగా ఎక్కడ అవసరమో గుర్తించి ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అస్టెంట్ను ఆదేశించారు. పొజీషన్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేస్తాము కాబట్టి అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ పొజీషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని విఆర్ఓను ఆదేశించారు. జలకళ నందు బోర్లు వేయించాలని ఎమె ్మల్యేను కోరగా సంబంధిత విఆర్ఓతో మాట్లాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జలకళ బోరు మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఇంటి నిర్మాణాల బిల్స్ పెండింగ్లో ఉన్నాయని లబ్దిదారులు ఎమ్మెల్యేకి తెలపగా సంబంధిత హౌసింగ్ ఇంజనీర్తో మాట్లాడి త్వరగా బిల్స్ కి ్లయర్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు మల్లమీదపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జగనన్న ఆనాడు తన పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని వాటిని మెనిఫెస్టోలో పొందుపరిచి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చి లబ్దిదారుని ఇంటి వద్దకే వాలంటీర్ల ద్వారా అందజేయడం జరుగుతున్నదన్నారు. ఎటువంటి వివక్షత లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందజేయడం జరుగుతున్నదన్నారు. ఒకనాడు జన్మభూమి కమిటీల ఏర్పాటు చేసి చంద్రబాబునాయుడు ప్రజలను ఎంత ఇబ్బందికి గురి చేశారో వాటన్నిటికీ నేడు స్వస్తి పలుకుతూ నిజమైన లబ్దిదారునికే సంక్షేమ పథకాలు అందే విధంగా జగనన్న కృషి చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్యంకు ప్రాధాన్యతను కల్పిస్తూ విద్య, వైద్య విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వాసుపత్రులు, అత్యాధునికమైన వసతులతో కూడిన ఏర్పాట్లను చేపట్టారన్నారు. ఇవన్నీ కూడా ప్రజల అవసరాల రీత్యా ప్రజా సంక్షేమం కోసం జగనన్న చేపట్టారని వారికి ప్రజలందరూ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాతం జగన్మోహన్, మండల కన్వీనర్ చంద్రశేఖర్రెడ్డి, జెడ్పిటిసి భాస్కర్రెడ్డి, వైస్ ఎంపిపి భారతి ప్రతాప్రెడ్డి, సర్పంచ్ కళావతి, చలపతి, ఆర్బికే చైర్మెన్ శంకర్నాయుడు, సర్పంచ్లు రవీందర్ నాయక్, నాగభూషణ్రెడ్డి, ఆంజినేయులు, ఉత్తన్న, యూనస్, గజ్జల సిద్దర్థరెడ్డి, ఎంపిటిసిలు మహ్మద్ఇక్బాల్, గోపాల్నాయక్, పోలింగ్ బూత్ మేనేజర్ గజ్జల రవీంద్రరెడ్డి, బిసి సెల్నరసింహ గౌడ్, మాజీ కోఆప్షన్ సికిందర్, మైనుద్దీన్, రామాంజులురెడ్డి, కొండయ్య, రాజారెడ్డి, సోషల్మీడియ సోదరులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ఇస్తున్నాం.. - ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

అగళి, జనవరి 7 ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. శనివారం అగళి ఎంపిడిఓ కార్యాలయం వద్ద నూతనంగా పింఛన్లు మంజూరు అయిన వారికి పెన్షన్ వారోత్సవాల్లో భాగంగా పంపిణీ చేయడానికి ఎమ్మెల్యే వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అగళి మండలంలో కొత్తగా 148 మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. మండలం మొత్తం 5,381 మందికి పెన్షన్లను అందజేస్తున్నామన్నారు. ఈ నెల నుంచి 2,500 నుంచి 2,750 రూపాయలు అంజదేశామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుమాటలు నమ్మి మోసపోవద్దని నవరత్నాల్లో భాగంగా భరోసా, అమ్మఒడి, పెన్షన్లు, వసతి దీవెన లాంటివి అందజేస్తున్నామన్నారు. అప్పు చేసైనా పెన్షన్ దారులకు ఒకటో తేదీని పెన్షన్ డబ్బులు అందజేస్తున్నామన్నారు. తెలుగు దేశం పార్టీ వారి మాటలు నమ్మి మోసపోవద్దని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలంటే మరోసారి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని, నన్ను ఎమ్మెల్యేగా మీ ఓట్లతో దీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఈఓఆర్డి పద్మ, కన్వీనర్ మహేంద్ర, మాజీ జడ్పిటిసి శివన్న, ఎంపిటిసి సురేష్, సతీష్, సర్పంచులు లక్ష్మమ్మ, హనుమంతరాయప్ప, వెంకటస్వామి, లింగరాజు తదితరులు ఉన్నారు.

ధర్మాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

పెద్దపప్పూరు, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని ధర్మాపురం గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి కుటుంబానికి అందిన సంక్షేమ పథకాల నగదు వివరాలను తెలియ చేశారు. అలాగే గ్రామ సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామి రాష్ట్ర కౌన్సిల్సభ్యులు వేమనాథరెడ్డి, జెడ్పిటిసి రమాదేవి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైస్ఎంపిపి రామిరెడ్డి, వైసిపి జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్రెడ్డి, సింగిల్విండో అధ్యక్షులు అమర్నాథ్రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ధర్మాపురం శివయ్య, రమణ, రమేష్, యోగేశ్వర్రెడ్డి, రంగేశ్వర్రెడ్డి, జనార్ధన్రెడ్డి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో సామాన్యులు బ్రతకలేని దుస్థితి

-మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తిటౌన్, జనవరి 07, ప్రభాతవార్త :

రాష్ట్రంలో సామాన్యులు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందని, ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లిలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పల్లె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, ధరలు విపరీతంగా పెరిగాయని, సామాన్యులు ఏమీ కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ప్రతిపక్షా